సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
సోమవారం 15, సెప్టెంబర్ 2025





# రాజ్యాంగం మాకు ఎస్టీలుగా హక్కు ఇచ్చింది

2 లో..

- మాపై దుష్ప్రచారం చేస్తే సహించం.....
- రాజకీయ కుట్ర లో కోయ సోదరులు ఆగం కావద్దు
- గిరిజన చట్టాలను పకడిబందీగా అమలుకై
- కలసి యుద్ధం చేద్దాం జిల్లా కేంద్రంలో జేఏసీ ఆధ్వర్యంలో
- లంబాడీల ఆత్మగౌరవ మహా ర్యాలీ
- అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం





**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-** గిరిజనలలో ఉన్న అనేక తెగలో లంబాడి తెగను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కోయ తెగ వర్గం చేస్తున్న దుష్ప్రచారాన్ని సమాజానికి తెలియజేసేందుకు లంబాడి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం లంబాడీల ఆత్మగౌరవ మహా ర్యాలీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.

## టీజీఈహైట్స్ ప్రాజెక్టును విజయవంతం చేయండి

టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు



2 లో..

## తెలంగాణ సాయుధ పోరాటం ప్రజాఉద్యమాలకు స్ఫూర్తి

- సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో మహెూన్నతమైన ప్రజా పోరాటం
- విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



4 లో..

## జాతీయ రహదారుల నిర్మాణ పనుల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



2 లో..

**ఖమ్మం సూర్య బ్యూరో** జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగంగా పూర్తవడానికి మిగులు భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో జాతీయ రహదారుల నిర్మాణ పురోగతి పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

## స్ఫూర్తి కుటుంబం తెలంగాణా ట్రస్ట్ ఆధ్వర్యంలో 'ఇన్నోవేట్ ది ఇన్నర్ సెల్ఫ్' ఆధ్యాత్మిక కార్యక్రమం



7 లో..




# కోడిమాంసం.. కొత్త మోసం

- దుకాణానికో ధర
- చికెన్ ప్రియుల జేబుకు చిల్లు
- సిండికేట్ అవనున్న చికెన్ వ్యాపారులు
- పేపర్ రేటుకే అమ్మాలంటున్న ప్రజలు

2 లో..



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** కోడి మాంసం అమ్మే వ్యాపారులు ఒక్కో దుకాణంలో ఒక్కో రేటుతో వినియోగదారులకు కోడి మాంసంతో పాటు కొత్త మోసాన్ని రుచి చూపిస్తున్నారు. చర్ల మండల కేంద్రంలో పదుల సంఖ్యలో ఉన్న చికెన్ సెంటర్ల నిర్వాహకులు దుకాణానికి ఒక రేటు చొప్పున చికెన్ అమ్ముతూ కస్టమర్లను కన్ఫ్యూజ్ చేస్తున్నారు. కేజీ చికెన్ ధర రూ 220 నుండి రూ 240 వరకు అమ్మిన వ్యాపారులకు మండల కేంద్రంలో ఇద్దరు వ్యాపారుల మధ్య నెలకొన్న పోటీ వల్ల అసలు ధర బయటపడడంతో చుక్కెదురైంది.

# రాజ్యాంగం మాకు ఎస్టీలుగా హక్కు ఇచ్చింది



లక్ష్మీదేవి పల్లి మార్కెట్ యార్డ్ నుండి సూపర్ బజార్. బస్టాండ్. ఏరియా మీదుగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు మహా ర్యాలీని నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం తమకు కల్పించిన హక్కుతోనే తాము ఎస్టీలుగా ఉన్నామన్నారు. అది సక్రమమే కానీ అక్రమం కాదని కోయ సోదరులు అర్థం చేసుకోవాలని వారు చేస్తున్న ఆరోపణలో నిజం లేదని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఈ కేసును కొట్టేయడం జరిగిందని కోయ సోదరులు గమనించాలని కోరుతున్నామన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఎవరో కుట్ర చేస్తే అన్నదమ్ములుగా కలిసి ఉన్న మనం వారి మాటలను నమ్మి ఆగం కావద్దని విజ్ఞప్తి చేసారు. భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలను మనమందరం గౌరవించాలని చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి దిశా నిర్దేశం చేసుకోవాలని పేర్కొన్నారు. లంబాడీల మనోభావాలను దెబ్బతీసే విధంగా తరచుగా తమ పై దుష్ప్రచారం చేస్తే లంబాడి సమాజం సహించబోదని హెచ్చరించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం నుండి గిరిజనులకు రావాల్సిన వాటా కోసం అన్నదమ్ములై కలిసి గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేసేందుకు యుద్ధం చేద్దామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం గిరిజనుల కోసం కేటాయించబడుతున్న నిధులను పక్కదారి పట్టిస్తున్నారని. ఆ నిధులను గిరిజనుల అభివృద్ధి కోసం ఉపయోగపడేలాగా కార్యచరణ చేపట్టి నిధులను సాధించుకోవాలని కోరారు.

-కొత్తగూడెం లంబాడీల ఆత్మ గౌరవ మహా ర్యాలీ.... కాంగ్రెస్ ద్వంద వైఖరి విడాలి

లంబాడీలు అక్రమంగా వచ్చార సక్రమంగా వచ్చార అనేది ప్రభుత్వ ప్రకటన చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగ బద్దంగా లంబాడీలు గిరిజన జాబితాలో చేర్చారు అనే విషయం తెలిసి కూడా మమ్ములను అవమానించడం దారుణమన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వైపు ఆదివాసీలతో సమావేశాలు ఇంకొక వైపు లంబాడీ ప్రజా ప్రతినిధిలతో సమావేశాలు నిర్వహించటం సమస్య పరిష్కారం చేయకపోగా ఎవ్వరికీ చెప్పాల్సింది వారికి చెప్పి ఆదివాసులు లంబాడీ లు రోడ్లు ఎక్కి కొట్టుకునేల చర్యలున్నాయని ఆరోపించారు.సీఎంకు చిత్తశుద్ధి ఉంటే వారి పార్టీ లో ఉన్న భద్రాచలం ఎంఎల్ ఏ తెల్లం వెంకట్రావు, సోయం బాపూరావు లను పిలిచి కేసును ఉపసంహరించు కునేలా చేసే అవకాశం ఉండగా ఎందుకు కావాలని ఈ సమస్యను పెద్దదిగా చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆత్మగౌరవ పోరాటాలు నిరవహిస్తూనే ఉంటామని, ఎస్టీ జాబితా నుండి తమను తొలగించాలని వేసిన కేస్ మీద కాంగ్రెస్ ద్వంద వైఖరిని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ నాయక్, ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ రాజేష్ నాయక్,సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యకులు భూక్యా సంజీవ్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ హుస్సేన్ నాయక్ ,జాక్ నాయకులు మాజీ చైర్మన్ వీరు నాయక్ ,ఏజెన్సీ పరిరక్షణ కమిటీ లాల్సింగ్ నాయక్, రమేష్ రాథోడ్ టీజీ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్. టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఈరు నాయక్, భాస్కర్ నాయక్ ,బాబూలాల్ నాయక్ ,బాలకృష్ణ నాయక్ ,రాములు నాయక్ చందర్ నాయక్ ,లాలూ. బానోత్ రాములు నాయక్ లైవ్ రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ జాదవ్.జంకి లాల్ నాయక్, గుగులోత్ మోహన్ నాయక్. కాన్షిరాం, సురేష్ నాయక్, మాలోత్ విజయ్, లౌడియా వెంకటేశ్వర్లు శ్రీను .కేశవ్ నాయక్, జయరాం, గుగులోత్ భద్రు నాయక్, కుశ నాయక్. దేవిలాల్, రవి బానోత్. చందర్ నాయక్. భూక్యా మంగీలాల్ నాయక్ తదితరులు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# కోడిమాంసం......కొత్త మోసం






ఈ పరిణామంతో వినియోగదారులను ఆకర్షించడానికి తక్కువ రేట్లకు చికెన్ ఇస్తామంటూ కొందరు వ్యాపారులు తమ దుకాణాల ముందు బోర్డులు పెట్టారు. అయితే రెండు చికెన్ సెంటర్లు నిర్వహించే ఒక వ్యాపారి మాత్రం తక్కువగా అమ్మకాలు జరిగే ఒక దుకాణం వద్ద కేజీ చికెన్ ధర రూ 150లు మాత్రమే అంటూ బోర్డు పెట్టి వినియోగదారుల తాకిడి ఎక్కువగా ఉండే మరొక దుకాణం వద్ద మాత్రం రూ 220 నుండి రూ 240 లకు అమ్ముతుండడం గమనార్హం. ఇలా ఒక దుకాణంలో తక్కువ మరొక దుకాణంలో ఎక్కువ రేట్లతో ఒకే వ్యాపారి అమ్మకాలు చేస్తుండడంతో తాము నష్టపోతున్నామని మిగతా వ్యాపారులు అంటున్నారు. వీరి మధ్య పంచాయతీ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లినట్లుగా సమాచారం.అధిక ధరలతో వినియోగదారులను ఇబ్బంది పెట్టకుండా వ్యాపారాలు నిర్వహించుకోమని సున్నితంగా చెప్పినట్లుగా తెలుస్తోంది.

-పేపర్ రేటుకే అమ్ముతున్నారా?

ప్రతిరోజు వార్తాపత్రికలో ప్రచురితమయ్యే ధరల ప్రకారమే చికెన్ ను విక్రయించవలసి ఉండగా అదేమీ లేకుండా ఇష్టా రీతిగా ఎవరికి నచ్చిన ధరలు వారు బోర్డులు పెట్టి మరి అమ్ముతున్నారు. మాకు సొంత వాహనం ఉంది నేరుగా రైతుల వద్ద నుండి కోళ్లను తెచ్చుకుంటున్నాం కాబట్టే మేము తక్కువ ధరలకు అమ్ముతున్నాం అని కొందరు వ్యాపారులు అంటుంటే మరికొందరు మేము ప్రసిద్ధ కంపెనీలకు చెందిన కోళ్లను దిగుమతి చేసుకొని వారు నిర్ణయించిన ధరలకే విక్రయిస్తున్నామని చెబుతున్నారు. వ్యాపారుల మధ్య పోటీ నెలకొనడం వినియోగదారులకు బంపర్ ఆఫర్ గా మారింది. కొన్ని దుకాణాలలో తక్కువ ధరలో చికెన్ లభిస్తుండడంతో చికెన్ తో పచ్చళ్ళు కూడా తయారు చేస్తున్నారు. ఇంతకాలం అధిక ధరలతో ఎంత మోసపోయామోనని వినియోగదారులు మండిపడుతున్నారు.

-సిండికేట్ అవ్వనున్న చికెన్ వ్యాపారులు?

ఇద్దరు చికెన్ వ్యాపారుల మధ్య పోటీ నెలకొని అసలు ధరలు బట్టబయలవడంతో ఖంగుతిన్న మిగతా వ్యాపారులు వారిద్దరి మధ్య సయోధ్య కుదిర్చి అందరూ కలిసి సిండికేట్ గా మారి ఒకే ధరకు చికెన్ విక్రయాలు జరుపుకుందామని నిర్ణయించుకున్నట్లుగా సమాచారం. వారు సిండికేట్ అయితే కేజీ చికెన్ ధర రూ 200ల పైచిలుకు అమ్మడానికి నిర్ణయించుకున్నట్లుగా సమాచారం. చికెన్ సిండికేట్ వల్ల వ్యాపారంలు లాభపడతారు కానీ వినియోగదారులు నష్టపోతారు. కాబట్టి ప్రతి చికెన్ దుకాణంలో పేపర్ రేట్ ప్రకారమే అమ్మకాలు జరగాలని, పేపర్లో వచ్చిన ధరల పట్టిక ప్రతి దుకాణంలో ఉండాలని ఆ ధరులకే చికెన్ విక్రయించాలని ప్రజలు కోరుతున్నారు.

## టీజీఈహైట్స్ ప్రాజెక్టును విజయవంతం చేయండి



**ఖమ్మం సూర్య బ్యూరో** ఆదివారం రోజు పోలేపల్లి లోని రాజీవ్ స్వగృహ సముదాయం నందు ప్రభుత్వ ఉద్యోగుల హౌస్ బిల్డింగ్ సొసైటీకి టెండర్ దక్కినందుకు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏలూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా మంత్రి భట్టి విక్రమార్క మల్లు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ల సహకారంతో ప్రభుత్వ ఉద్యోగులకు అతి తక్కువ ధరలో గృహ సదుపాయం కల్పించాలని సదుద్దేశంతో ఈ ప్రాజెక్టును సాధించుకున్నామని కావున ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు మరియు పోలీస్ డిపార్ట్మెంట్ వారు హెూంగార్డులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. హైదరాబాదులో ఉన్న ఐ రైజ్డ్ బిల్డింగ్స్ కు సరి సమానంగా ఈ ప్రాజెక్టును ఒక మోడల్ ప్రాజెక్టుగా రూపొందించి సంవత్సరంలోపే పూర్తి చేసి ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకువస్తామని, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ద్వారా ఈ రాజీవ్ స్వగృహ సముదాయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులైన ఉపాధ్యాయులు, పెన్షనర్స్ ,గెజిటెడ్, నాన్ గెజిటెడ్, పంచాయతీరాజ్, రెవిన్యూ, శాఖలతో పాటు పోలీస్ శాఖ వారు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని దానితోపాటు సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులైన ఎల్ఐసి, బ్యాంకింగ్, సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, కె.టి.పి.ఎస్, జెన్కో, ఎఫ్.సి.ఐ కి చెందిన అన్ని రంగాల ఉద్యోగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక ఒరవడి కలిగిన ఖమ్మం జిల్లాలో ఉద్యోగ కమ్యూనిటీ అంతా ఒకే ప్రాంతంలో ఉండే విధంగా ఈ ప్రాజెక్టును రూపొందించి ఆదర్శవంతంగా ఉండేలా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎస్బీఐ రిలేషన్ షిప్ మేనేజర్ రవీంద్ర మాట్లాడుతూ ఎస్బీఐ బ్యాంకు లోన్ ఎలిజిబిలిటీ ఉన్నా వారందరికీ లోన్ ఇస్తామని,హౌసింగ్ లోన్ కు సంబంధించి సందేహాలు కి వివరణా ఇచ్చారు .ఈ రోజు 26 మంది ఎన్రోల్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదేన శ్రీనివాస్ , టీజీ ఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రటరీ విజయ్ కుమార్, శేష్ ప్రసాద్, రాంబాబు, పుష్ప రాజ్, మాధవరావు,వేల్పుల శ్రీను,వెంకటేశ్వర్లు, టిఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జెడ్, ఎస్ .జైపాల్ విజయకుమార్,ఎర్ర రమేష్, తాళ్లూరి శ్రీకాంత్,పెద్దినేని రాధాకృష్ణ, పి ఆర్ టి యు జిల్లా మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ రహదారుల నిర్మాణ పనుల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం-దేవరపల్లి, నాగపూర్-అమరావతి జాతీయ రహదారుల నిర్మాణం నిర్ణీత సమయంలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఖమ్మం-దేవరపల్లి రహదారికి ధాంసలాపురం వద్ద ఎంట్రీ, ఎక్జిట్ పాయింట్ కొరకు 6.22 ఎకరాల భూసేకరణ చేయాలన్నారు. ఇందులో 3.16 ఎకరాలకు ఇప్పటికే అవార్డ్ పాస్ చేసినట్లు, మిగతా 3.06 ఎకరాలకు భూసేకరణ కు చర్యలు వేగవంతం చేయాలన్నారు.

మేజర్ బ్రిడ్జి, వియుపి లు ఈ నవంబర్ లోగా, ఆర్ఓబి డిసెంబర్ లోగా పూర్తి చేయాలన్నారు. కొదుమూరు వద్ద 400 కెవి ఇహెచ్ టి షిఫ్టింగ్ పనులు రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు సమావేశమై పూర్తిచేయాలన్నారు

నాగపూర్-అమరావతి ప్యాకేజి-1 మరియు 2 భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అక్టోబర్ లోగా పరిహార చెల్లింపులు పూర్తిచేసి, భూమిని స్వాధీనం చేసుకోవాలన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎన్ హెచ్ఏఐ పిడి లు రామాంజనేయ రెడ్డి, దివ్య, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ మెడికల్ బోర్డు జాప్యంతో కార్మికుల్లో భయాందోళన

**-నాడు కళకళలాడిన ఇల్లెందు నేడు వెలవెల**
**-ప్రశ్నార్థకంగా ఇల్లందు మనుగడ**
**-సింగరేణిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో గుర్తింపుసంఘం విఫలం**
**-ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ ఖాజా గౌస్**




**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి వ్యాప్తంగా అనేక సమస్యలు ఉన్నప్పటికీ ప్రధానంగా కార్పొరేట్ మెడికల్ బోర్డు విషయంలో కార్మికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్, ఐఎన్టీయూసీ కేంద్రకమిటీ కార్యదర్శి ఖాజా గౌస్ మొయినుద్దీన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సింగరేణి సంస్థలో విచిత్ర సర్క్యులర్లతో కార్మికులను అయోమయ స్థితిలోకి నెట్టేస్తున్నారని పదవ తరగతి ఫెయిల్ అయినవారికి డిపెండెంట్ ఉద్యోగాలు పెండింగ్లో పెడుతూ కార్మిక వారసుల భవిష్యత్తును ఇబ్బందుల్లోకి నెడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవానికి గతంలో తండ్రి విద్యార్హత ఏమున్నా లేకున్నా ఇబ్బంది ఉండేది కాదని వారి వారసులకు సైతం ఇదే విధానం ఉండేదని తెలిపారు. ఆనాడు మారుపేర్లతో సింగరేణిలో చేరినవారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకుండా విజిలెన్స్ విచారణ పేరిట జాప్యం చేస్తున్నారన్నారు. ఇంతేకాకుండా కొంతమందికి ఫోర్ ఫిట్, ఎల్ఎస్పీ, ఎంఎంసి వంటి పలు కారణాలతో వారసత్వ ఉద్యోగాలకు కారుణ్య నియామకానికి మారుపేర్లతో ఎక్కినవారిని వేధిస్తున్నారని ఆరోపించారు. సింగరేణి సంస్థలో డిపెండెంట్ ఉద్యోగం వారసత్వ హక్కు అని ఆనాడు 1889లో సింగరేణిలో ఎవరూ పనిచేయడానికి రాలేదని ఇప్పటిలా ఏ మిషనరీ అప్పుడు లేకపోయినా ప్రాణాలకు తెగించి ధైర్యం చేసి విధి నిర్వహణలో చేరారని కానీ నేడు ఇవేవీ సింగరేణి యాజమాన్యం, గుర్తింపు సంఘానికి గుర్తుకురావడం లేదా అని ప్రశ్నించారు. ఆనాడు సింగరేణిలో చేరకపోయి ఉంటే ఈనాడు సింగరేణి లాభాల బాటలో ఈస్థాయిలో ఉండేదో ఆలోచన చేయాలని స్వార్థ ప్రయోజనాల కోసం పంతాలకుపోయి కార్మికుల హక్కులను కాలరాయొద్దని కార్మికనేత ఖాజా గౌస్ మొయినుద్దీన్ కోరారు. కారుణ్య నియామకం సింగరేణి కార్మికుల హక్కుఅని 2017లో ఆనాటి సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా నిండుసభలో ప్రకటించారని కానీ సాంకేతిక కారణాల వలన డైరెక్టుగా జాబ్ ఇవ్వడం కుదరకపోవడం వలన 18రకాల వ్యాధులను చేర్చి కార్పొరేట్ మెడికల్ బోర్డు ఏర్పాటు చేశారన్నారు. ఆసమయంలో నిపుణులైన డాక్టర్లచేత పరీక్షలు చేసి అర్హులైన వారికి కారుణ్య నిమాయక ఉత్తర్వులు అందజేసి ఉద్యోగంలో చేర్చుకునేవారని కానీ నేడు ఆ పరిస్థితి సింగరేణిలో కనిపించపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమధ్యకాలంలో అనగా ఈ ఏడాది మార్చి నుండి నేటివరకు కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహణ జరగకపోవడం వలన కార్మికులు వారసత్వ ఉద్యోగాల విషయంలో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని అదేవిధంగా దీనికితోడు విజిలెన్స్ విచారణ పేరుతో కారుణ్య నియామకాలు మరింత జాప్యం చేస్తున్నారని దీనివల్ల కార్మిక కుటుంబాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందనీ ఇంత జరుగుతున్నా గుర్తింపు సంఘం నోరు మెదపకపోవడం వెనుక మతలబు ఏమిటని దుయ్యబట్టారు. ప్రాతినిధ్య సంఘంగా ఉన్నప్పటికీ ఐఎన్టీయూసీ యూనియన్ కార్మిక సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం సాగిస్తోందని తెలియజేశారు. అదేవిధంగా సింగరేణి పుట్టినిల్లయిన ఇల్లందు మనుగడ ప్రశ్నార్థకంగా మారిందనీ జేకే ఎక్స్టెన్షన్ పూసపల్లి ఓసీతో పూర్వవైభవం వచ్చేలా సింగరేణి యాజమాన్యంతో సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఐఎన్టీయూసీ కార్మికుల పక్షాన విశేషకృషి చేస్తోందన్నారు. కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహణ విషయంలో కార్మికులకు జరుగుతున్న అన్యాయం, ఏళ్లుగా పేరుకుపోయిన పలు సమస్యల పరిష్కారంలోనూ గుర్తింపుసంఘం విఫలమైందని తెలిపారు. పూసపల్లి ఓసీపై యాజమాన్యం దృష్టి సారించాలని త్వరితగతిన పూర్తిచేసి ఇల్లందు ఆనాటిలా మరలా కార్మిక కుటుంబాలతో కళకళలాడేలా చేయాలని కార్మికులు కోరుకుంటున్నట్లు అయన తెలిపారు.

## ఏకగ్రీవంగా మధ్యాహ్న భోజన కార్మికుల కమిటీ నూతన ఎన్నిక



**టేకులపల్లి, సూర్య(మేజర్న్యూస్)–** టేకులపల్లి మండలంలో మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం జరిగిన నాలుగవ మహాసభలో మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ సిఐటియు టేకులపల్లి మండల నూతన కమిటీ 17మంది తో ఎన్నిక కావడం జరిగిందని సిఐటియు కార్మికుల జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ తెలిపారు.మండల అధ్యక్ష, కార్యదర్శులు గా ఈసం నాగలక్ష్మి, ఈసం రాణి, కోశాధికారీ గా పద్మ లు ఎన్నికైనారు.

## భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు.జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు, భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు.కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు, భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు. కావున జిల్లా ప్రజలందరూ తమ డివిజన్ పరిధి ప్రకారం సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించి, భూసమస్యల పరిష్కారానికి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అధిక వర్షపాతం ఉన్నందున ప్రజల సౌకర్యార్థం ఈ ఏర్పాటు చేసినట్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి ఉండదని అని తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో దుర్గమ్మ అమ్మవారి మండపం కర్ర పూజ

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–** జై దుర్గమ్మ కి జై, జై జై దుర్గమ్మ అంటూ నినాదాలు చేస్తూ భ,క్తి శ్రద్ధలతో దేవి నవరాత్రులు మండప కర్ర పూజ చేసి కొబ్బరికాయలు కొట్టి హారతులు ఇచ్చారు. గాజులరాజం బస్తీలోని తేజ యూత్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల కర్ర పూజ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ కౌన్సిలర్, సిపిఐ 3టౌన్ ఏరియా కార్యదర్శి యండి యూసుఫ్, సిపిఐ 24 వార్డ్ శాఖ కార్యదర్శి గడ్డం ప్రభాకర్,గడ్డం సతీష్లు హాజరైయ్యారు. ఈ క్రమంలో ఉదయం 8 గంటలకు ముహూర్థం లో నిష్టగా కర్ర పూజ చేసారు.ఈ పూజ కార్యక్రమం లో తేజ, లలిత్, నరేష్, వంశీ క్రిష్ణ, నాగార్జున, నవీన్ కుమార్, రాజేష్, రమేష్, భాను చందర్, చందు, పవన్ ఆదిత్య, సందీప్, చింటు, విక్రమ్, హరీష్, గడ్డం. వీర స్వామి, దొంగరి. రాజ రామ్, జితేందర్, శివ, మహేష్ తది తరులు పాల్గొన్నారు.



## రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

**-ఐవైసి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్**
**-యూత్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం**



**చుంచుపల్లి, సూర్య (మేజర్న్యూస్) –** రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని, ఓటు చోరీతో ఎన్నికల్లో గెలిచి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ తీరును ఎండగట్టాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, ఉపాధ్యక్షులు గడ్డం రాజశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ లో కొత్తగూడెం అసెంబ్లీ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన యువజన కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.ఓటు చోరీతో ఎన్నికల్లో గెలిచి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ తీరును అందరికి అర్థం అయ్యేలా చెప్పాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న జిల్లా బాడి ఎగ్జిక్యూటివ్ సమావేశం గురించి చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్గనైజషన్ అడ్మిన్ అండ్ మీడియా సెల్ ఇంచార్జ్ మౌనిష్ గౌడ్, జిల్లా ఆర్గనైజషన్ అడ్మిన్ అండ్ లీగల్ సెల్ ఇంచార్జ్ రామ్మూర్తి, (రాము) జనరల్ సెక్రటరీ ప్రణయ్, సెక్రటరీ అశోక్, కొత్తగూడెం అసెంబ్లీ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, సంపత్, మండల ప్రెసిడెంట్లు శ్రీకాంత్, శివకుమార్, టౌన్ కొత్తగూడెం ప్రెసిడెంట్ జయసూర్య, వైస్ ప్రెసిడెంట్స్ ఉర్సు శివకుమార్, ఉస్మాన్ అలీ, జనరల్ సెక్రటరీ నర్సింగ్ పాసి, పాల్వంచ టౌన్ వైస్ ప్రెసిడెంట్ భరత్, రూరల్ వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్, సందీప్, కోటేష్, పృథ్వి,గాయత్రీ, జీనత్ తదితరులు పాల్గొన్నారు.

## వాగులో గల్లంతైన మహిళ మృతదేహం లభ్యం



**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని కావడిగుండ్ల వాగులో శనివారం ఇద్దరు మహిళలు కొట్టుకుపోయారు. అశ్వారావుపేట పోలీసులు,ఎన్డీఆర్ఎఫ్ బృందాలు,జాలర్లు సంఘటన స్థలాన్ని పర్యవేక్షిస్తూ, గాలింపు చర్యలు తీసుకోగా గల్లంతైన మృతదేహాలలో చెన్నమ్మ అనే మహిళ మృతదేహం ఆదివారం లభ్యం కాగా, మరొక మృతదేహం కోసం గాలింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. మృత దేహాన్ని అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## లయన్స్ క్లబ్ స్టార్స్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్

**– ప్రెసిడెంట్ నలగట్ల సత్య ప్రకాష్**

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలో ఏజెన్సీ ప్రాంతాల పేదలకు వైద్య సేవలు అందించి వారికి బాసటగా నిలవడమే లయన్స్ క్లబ్ స్టార్స్ ముఖ్య ఉద్దేశమని అశ్వాపురం లయన్స్ క్లబ్ స్టార్స్ ప్రెసిడెంట్ నలగట్ల సత్య ప్రకాష్ అన్నారు. ఆదివారం మండలంలోని గొందిగూడెం కొత్తూరు గ్రామంలో డాక్టర్ అజయ్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ క్రమంలో 100మందికి పైగా వివిధ పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్య ప్రకాష్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా వైద్యం అందించాలని సంకల్పంతో ఉచిత హెల్త్ క్యాంప్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం లయన్స్ క్లబ్ స్టార్స్ వైస్ ప్రెసిడెంట్ నంబూరి వెంకటేశ్వర రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ సాంబ పై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

**-ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుర్రం రాజేష్**



**ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)**-ఉమ్మడి ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో వెన్న బోయిన సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజు లపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ,టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) జాతీయ కౌన్సిల్ సభ్యులు గుర్రం రాజేష్ డిమాండ్ చేశారు. ఈనెల 11న కొనిజర్లలో వార్త సేకరిస్తున్న సాంబశివరావు పై పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ ఆదివారం టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) ఇల్లందు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. పట్టణంలోని జెకె కాలనీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి నినదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలోని పిఎసిఎస్ వద్ద యూరియా అందక ఇబ్బందులు పడుతున్న రైతుల పరిస్థితిని ఈనెల11న, అడిగి తెలుసుకుంటున్న సాంబశివరావును పోలీసులు అడ్డుకున్నారన్నారు. ఎటువంటి వివాదం లేనప్పటికీ టీ న్యూస్ బ్యూరో సాంబశివరావు, జిల్లా కెమెరామెన్ నాగరాజు, టెక్నికల్ బాధ్యునిపై కేసులు బనాయించడం దారుణం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం అందరికి తెలిసిందే అన్నారు. ఆ క్రమంలో కొనిజర్ల లో కూడా యూరియా అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయాలను ప్రభుత్వానికి చేరవేసేందుకు బ్యూరో సాంబశివరావు ప్రయత్నం చేయడం నేరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని, తప్పులను ఎత్తిచూపుతూ వార్తలు ప్రసారం చేయడం సర్వసాధారణమే అన్నారు. అయినప్పటికీ ఆ విషయాలను మరిచిన పాలకులు జర్నలిస్టులపై తప్పుడు కేసులు బనాయించడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా వారిపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘ నాయకులు రాజశేఖర్, సంతోష్, డానియల్, రాధాకృష్ణ, శేషు, నందు, వీరన్న, రవి, శివ, విజ్ఞాన్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటం ప్రజాఉద్యమాలకు స్ఫూర్తి

**-సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో మహోన్నతమైన ప్రజా పోరాటం**
**-విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**






**కొత్తగూడెం ఆర్సి, సూర్య (మేజర్న్యూస్)**-తెలంగాణ సాయుధ రైతాంగా పోరాటం ప్రజాఉద్యమాలకు స్ఫూర్తి అని, ఆ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని స్వతంత్ర భారత దేశంలో అనేక ప్రజా, కార్మిక పోరాటాలు జరిగాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణా సాయుధ రైతాంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని 17వ వార్డు న్యూ గొల్లగూడెంలో జరిగిన సదస్సుకు అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. జమీందారీ, దోపిడీ, అన్యాయాలపై పేద రైతులు, కూలీలు ఏకమై పోరాడిన ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటమని ఇలాంటి మహత్తర పోరాటాన్ని కేంద్రంలోని మోడీ సర్కార్ హైజాక్ చేసేప్రయత్నాలు చేస్తోందని, ఈ పోరాటంలో బీజేపీడి, ఆర్ఎస్ఎస్, భజరంగ్ వంట సంస్థల పాత్ర శూన్యమన్నారు. ప్రజా, కార్మిక హక్కులకోసం, సామాజిక న్యాయం కోసం నేడు జరుగుతున్న పోరాటాలకు తెలంగాణ సాయుధ పోరాటం మార్గదర్శకమని, నాటి సాయుధ పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్ తరాలకు చైతన్యం కలిగించటం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల బాధ్యతని తెలిపారు. ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిన సాయుధ పోరాటాన్ని విలీన దినోత్సవంగా ఎందుకు జరపలేకపోతున్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పోరాట చరిత్రని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని, అమరవీరుల స్మారక కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ, సాయుధ పోరాట నాయకుల పేర్లు చిరస్థాయిగా నిలిచేవిధంగా వివిధ ప్రభుత్వ పథకాలకు నామకరణం చేయాలని అయన డిమాండ్ చేశారు. సదస్సులో సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల రమేష్, మాజీ కౌన్సిలర్ కళ్యాణి, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, పురుషోత్తం, దుర్గ, అమన్, పుష్పలత, అస్మత్, ముక్తార్, మల్లయ్య, పి రమేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల ను సందర్శించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

**-సంక్షేమ వసతి గృహాల సమస్యలు వెంటనే పరిష్కరించాలి**



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)**- అశ్వాపురం మండలం, అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అశ్వాపురం మండలం, గొందిగూడెం గ్రామంలోని , ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకుని ,వారితో భోజనం చేయడం జరిగింది. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి మాట్లాడుతూ దేశంలో ,రాష్ట్రంలో గాని విద్యా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నటువంటి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా విద్యాహక్కులను సాధించుకునే విధంగా విద్యార్థులు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. పేద విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు గత పాలకుల నిర్లక్ష్యంతో సమస్యల వసతి గృహాలుగా మారాయి , ఈ ప్రభుత్వం అయినా సంక్షేమ వసతి గృహాలపై దృష్టి పెట్టి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు, గత ఎనిమిది నెలల నుంచి పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అశ్వాపురం మండలం నాయకులు,వరుణ్, పవణ్ కళ్యాణ్,నాసిర్ పాల్గొన్నారు.

# నూతన హంగులతో ప్రారంభమైన మస్జిద్

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారే, జూపల్లి రమేష్**





**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**-
పట్టణపరిధిలో నూతన హంగులతో జామా మస్జిద్ ప్రారంభం అయింది. సుమారు 100సంవత్సరాలకు ముందుగా అత్యంత పురాతనమైన ఉన్నటువంటి మస్జిద్ కొంత మేర పాడవటంతో పునః నిర్మాణం చేసి ఆదివారం ప్రారంభించారు. అశ్వారావుపేటలోని మండలాలు చుట్టుపక్కల మండలాలు వేలేరుపాడు,కుక్కునూరు సహా కలిపి అన్ని మండలాలకు కేంద్ర బిందువుగా ఈ మస్జిద్ ఉండనుంది. మతపరమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మజ్లీస్ ఏ తహఫుజ్ ఏ కాత్మే నబువ్వత్ వారి ఆధ్వర్యంలో హజరత్ మౌలానా మొహమ్మద్ సయ్యద్ అహ్మద్ ఖాష్మి,(ఖమ్మం) మహమ్మద్ సబిల్ సాహెబ్ కాశ్మీర్ (తమిళనాడు) జలాలుద్దీన్ సాహెబ్ ఖాస్మి(ఖమ్మం) అబ్దుల్ కరీం సహాబ్రాషాది (కొత్తగూడెం) వారు ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అశ్వరావుపేట మండలం వ్యాప్తంగా ముస్లిం సోదరులు, ఆంధ్ర ప్రాంతం నుండి వేలేరుపాడు కుక్కునూరు నుండి ముస్లిం కుటుంబాలు ఈ మహోన్నత కార్యక్రమంలో పాల్గొన్నారు.

**-సదర్ వలీపాషా కృషి ఎనలేనిది**

గతం నుంచి చూసుకున్నట్లయితే అశ్వరావుపేట ముస్లిం కమిటీ సదర్గా వలి పాషా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ముస్లిం కమిటీ ఉన్నత స్థాయికి నిలబెట్టడానికి అహర్నిశలు కష్టపడ్డారని చెప్పవచ్చు. ఈ మహోన్నత మసీదు నిర్మాణానికి నాంది పలికి పూర్తవడానికి అహర్నిశలు కష్టపడి నిర్మాణమై ఈరోజు అతిరథ మహారాదులచే ప్రారంభింపబడినది అంటే సదర్ వలి పాషా కృషి ఆయన కార్యాచరణ విధానం రూపు దాల్చి మహోన్నత నిర్మాణంగా మస్జిద్ దర్శనమిస్తుంది.

**-ఎమ్మెల్యే జారీ ఆదినారాయణ మాట్లాడుతూ**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారీ ఆదినారాయణ మాట్లాడుతూ ముస్లింల ప్రధాన సమస్యలు అయినటువంటి షాదీఖానా పునర్నిర్మానానికి బడ్జెట్ కేటాయించే దిశగా ఉంటామని, ఖబరస్తాన్ యొక్క అభివృద్ధికి తోడ్పడతానని మరియా ఇతరమైన సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేస్తానని ఆయన తెలియజేశారు. ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.





# టైలర్స్ కు ఇచ్చిన ఇళ్ల స్థలాలకు రక్షణ కల్పించండి

- ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలి
- దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి
- విలేకరుల సమావేశంలో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు ఆవుల నాగేశ్వరరావు











**ఖమ్మం సూర్య సూర్య(మేజర్‌న్యూస్)–** ఖమ్మంలోని శ్రీనివాస్ నగర్ లో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాలకు రక్షణ కల్పించాలని, ప్రభుత్వ హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని టైలరింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు ఆవుల నాగేశ్వరరావు కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవుల నాగేశ్వరరావు, యూనియన్ సభ్యులు మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలోని శ్రీనివాస్ నగర్ కు చెందిన టైలరింగ్ వర్కర్స్ కు 303, 304 సర్వే నెంబర్లలో 108 మందికి అప్పటి అర్బన్ ఎమ్మార్వో పట్టాలు ఇచ్చారని తెలిపారు. అట్టి స్థలములో ఇండ్లు నిర్మించుకోవడానికి ఎలక్ట్రిసిటీ కానీ, రోడ్లు కానీ, వాటర్ సౌకర్యం కాని లేకపోవడంవల్ల కొంత ఆలస్యమైందన్నారు. అయినప్పటికీ కొంతమంది ఎంతో ఖర్చుచేసి 30 ఇండ్లు, 80 బేస్మెంట్స్ నిర్మించుకున్నారని తెలిపారు. ఇళ్ల స్థలాలకు ఎటువంటి సంబంధంలేని అమృతం శ్రీనివాస్ అర్ధరాత్రి ప్రోక్లైన్లతో కట్టిన ఇండ్లు, బేస్మెంట్స్ అన్ని కూల్చివేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. అది స్థలంలో అర్ధరాత్రి మట్టి పోశారని వాపోయారు. అదేవిధంగా మళ్ళీ నిర్మించుకున్న ఇండ్లను కూడా కూల్చివేశారని తెలిపారు. పోలీస్, రెవిన్యూ అధికారులకు పదే పదే ఫిర్యాదు చేసిన కాలయాపన చేస్తున్నారే తప్ప పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమృతం శ్రీనివాస్ కు చెందిన కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు హల్ చల్ చేస్తున్నారని తెలిపారు. ఇట్టి విషయమై ఇందిరమ్మ ఇండ్ల కోసం మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళామని సహాయం చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. జిల్లా అధికారులు సమగ్ర విచారణచేసి ప్రభుత్వం ఇచ్చిన లే-అవుట్ మ్యాప్ కు ఆధారంగా హద్దులు నిర్ణయించి మా ఇళ్ల స్థలాలు మాకు అప్పగించి న్యాయం చేయాలని వారు వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిహెచ్.ఎం సుశీల, వి. నరసింహారావు, రచ్చ రామారావు, ఎం.ఎస్ కుమార్, కళావతి, వి. వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరగబోయే ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయండి



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–** తిరుమలయపాలెం ఎమ్మార్పీఎస్ మండలం అధ్యక్షులు గోవింద సురేష్ మాదిగ తిరుమలాయఎనేడు జరగబోయే ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయండితిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :– తిరుమలయపాలెం ఎమ్మార్పీఎస్ మండలం అధ్యక్షులు గోవింద సురేష్ మాదిగ తిరుమలాయపాలెం మండలంలో కేంద్రంలో నేడు ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కోసం వికలాంగుల ఆత్మబంధువు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు గీత కార్మికులు చేనేత కార్మికులు బీడీ కార్మికుల పెద్దదిక్కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు 2000 వచ్చే వాళ్ళ పెన్షన్ 4000 కు 4000 వచ్చే వాళ్ళ పెన్షన్ 6000 కు మొత్తమే పెన్షన్ రాని అర్హులకు కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని కదలలేని వికలాంగులకు నెలకు 15 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న ముట్టడి కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి చేయూత పెన్షన్దారులు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ తిరుమలయపాలెం మండలం అధ్యక్షులు గోవింద సురేష్ మాదిగ పిలుపునివ్వడం జరిగిందిాలెం మండలంలో కేంద్రంలో నేడు ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కోసం వికలాంగుల ఆత్మబంధువు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు గీత కార్మికులు చేనేత కార్మికులు బీడీ కార్మికుల పెద్దదిక్కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు 2000 వచ్చే వాళ్ళ పెన్షన్ 4000 కు 4000 వచ్చే వాళ్ళ పెన్షన్ 6000 కు మొత్తమే పెన్షన్ రాని అర్హులకు కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని కదలలేని వికలాంగులకు నెలకు 15 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న ముట్టడి కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి చేయూత పెన్షన్దారులు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ తిరుమలయపాలెం మండలం అధ్యక్షులు గోవింద సురేష్ మాదిగ పిలుపునివ్వడం జరిగింది

## సీపీఎం ఆధ్వర్యంలో పాదయాత్ర




.ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్: ఖమ్మం రూరల్ మండలం అరేకోడు తండా నుంచి వాల్యతండా వరకు సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని చేపట్టిన పాదయాత్రను పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ ప్రారంభించారు. తండాలను నూతన పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని, సైడ్ కాలువల నిర్మాణం, రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్ రెడ్డి, నంద్ర ప్రసాద్, పొన్నం వెంకటరమణ, భూక్యా నాగేశ్వరావు తదితరులు ఉన్నారు.

## హాస్టల్ పిల్లలను కొట్టారని పేరెంట్స్ ఆగ్రహం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** పెనుబల్లి మండల కేంద్రంలోని వి ఎం బంజర్ ఎస్సీ హాస్టల్ కు చెందిన వంట మనిషి విద్యార్థులు హాస్టల్ ఆవరణలోని బురదలో ఆటలాడుతున్నారంటూ కర్ర పుచ్చుకొని విద్యార్థులను కొట్టాడని కొందరు విద్యార్థులు తల్లిదండ్రులకు ఫోన్ చేసి పిలిపించారు. పిల్లల ఒంటిపై దెబ్బలు చూసి విద్యార్థులుతల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులపై వంట మనిషి చేయి చేసుకోవడం పట్ల ఎస్సీ హాస్టల్ వార్డెన్ ను చరవాణి ద్వారా మీడియా మాట్లాడగా విద్యార్థులను విచారించి వంట మనిషి పై చర్య తీసుకుంటానని హాస్టల్ నిర్వాహకుడు తెలిపారు .

## శ్రీహరి మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం



**ఖమ్మం సూర్య సూర్య(మేజర్‌న్యూస్)–** బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.శ్రీహరి సర్పంచ్‌గా, సింగిల్ విండో ఛైర్మన్ గా,ఎంపీపీగా, జడ్పీటీసీగా కోహెడ మండలం, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు విశేష సేవలందించారని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. నిజాయితీ, నిబద్ధత కలిగిన ఆయన మృతి బీఆర్ఎస్ కు, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని చెప్పారు.శ్రీహరి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పోకిరిల పాడు పనులకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్,**

దేవాలయాలుగా భావించే విద్యాలయాలలో రాత్రి వేళల్లో వికృత చేష్టలకు పాల్పడి విద్యార్థులు, ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఖమ్మం జిల్లాకామేపల్లి మండల పరిధిలోని రుక్కీతండా గ్రామం లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన ప్రాంగణంలో ఆకతాయిలు రాత్రి వేళల్లో పాఠశాల భవన ప్రాంగణంలో పోకిరిలు మద్యం తాగి సీసాలు సిగరెట్ పీకలు, గుట్కా ప్యాకెట్లు విచ్చలవిడిగా పడవేస్తున్నారు. మరియు పాఠశాల తాళాలు పగలగొట్టి ఫ్యాన్లు దొంగలించినారు. గ్రామపంచాయతీ కార్యాలయావరణంలో గల ట్రాక్టర్ యొక్క సెల్ఫ్ మోటారు. దొంగిలించినారు. పాఠశాల భవనాలకు చుట్టూ రక్షణగా ప్రహరీ గోడలు లేకపోవడం వల్లే చెడు వ్యసనాలకు బానిసలైన వారు బడులను అడ్డాలుగా ఎంచుకున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించి పోకిరిలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, మండల ప్రజలుకోరుతున్నారు.
అదేవిధంగా గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి ఆట అరికట్టవచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## పేద వర్గాలకు ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

### డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.** ప్రభుత్వ వైద్యశాలల్లో సరైన వైద్యం అందక, ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించే స్తోమత లేక అనారోగ్యంతో తమ జీవితాలను గడుపుతున్నారని, కొందరు ప్రాణాలు వదులుతున్నారని, ఈ పరిస్థితిలో కార్పొరేట్, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు, వైద్యులు మానవీయ కోణంలో పేదలకు వైద్యం అందించేందుకు ముందుకు రావాలన్నారు. వైద్యాన్ని వ్యాపార కోణంలో మలుచుకునే విధానానికి స్వస్తిపలకాలని సూచించారు..... సెంటర్ ఫర్ సైట్ విజయవాడ వారి ఆస్పత్రుల యాజమాన్యం ఆ దిశగా అడుగులువేయడం అభినందనీయమని.మల్లిబాబు యాదవ్ అన్నారు.విలువైన సేవలను ఉచితంగా అందించేందుకు ముందుకురావడాన్ని స్వాగతిస్తున్నామని, భవిషత్తులో మరిన్ని సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ కే హరి ప్రసాద్. రాజేష్ మారుతి.సుధీర్ మరియు బానోత్ నరసింహ నాయక్. జక్కంపూడి వెంకటేశ్వర్లు. శీలం పుల్లయ్య.చల్లా మల్లయ్య. పార్టీ బండ్ల ప్రసాద్ మామిళ్ల చిన్న నరసయ్య. తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా లైసెన్స్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు..

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**





**ఖమ్మం సూర్య సూర్య(మేజర్‌న్యూస్)–** జిల్లాలో లైసెన్స్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం స్థానిక ఎస్ఆర్‌బిజీఎన్ఆర్ కళాశాలలో ఇట్టి పరీక్షలు చేపట్టినట్లు అన్నారు. ఉదయం సెషన్ లో చేపట్టిన థియరీ పరీక్షకు 129 మంది అభ్యర్థులకు గాను 128 మంది అభ్యర్థులు హాజరు కాగా, ఒకరు గైర్హాజరు అయినట్లు, మధ్యాహ్నం నిర్వహించిన ప్లాటింగ్ పరీక్షకు 205 మంది అభ్యర్థులకు గాను 202 మంది హాజరుకాగా, ముగ్గురు గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణ పర్యవేక్షణ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, సిపిఓ ఏ. శ్రీనివాస్ లు చేపట్టారని కలెక్టర్ అన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి, ఖమ్మం కార్యాలయంచే జారీచేయనైనది.

## గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి



**వైరా సూర్య సూర్య(మేజర్‌న్యూస్)–** –రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకుల విద్యాలయాలకు సొంత భవనాలు నిర్మించి సౌకర్యాలు కల్పించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం వైరా మండల పరిధిలోని రెబ్బవరం బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను భూక్యా వీరభద్రం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడీ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సొంత భవనం లేక అరకొర వసతులతో చదువులు సక్రమంగా చదవలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం సొంత భావనం నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మించాలని కోరారు. కాంట్రాక్టర్లు గురుకులాలకు నాణ్యమైన సరుకులను సరఫరా చేయాలని, ఎలాంటి అవకతవకలు లేకుండా విద్యార్థులకు మెనూ ప్రకారం అన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతివారం గురుకులాలకు సంబంధించిన అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. విద్యార్థులతో మాట్లాడి వారు చెప్పిన సమస్యలను అక్కడి ప్రిన్సిపాల్, వార్డెన్, సంబంధించిన వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. బాలికలకు ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతున్నాయని వారికి నిపుణులైన వైద్యులతో సకాలంలో వైద్య సౌకర్యాలు అందే విధంగా చర్యలు ప్రభుత్వం చేపట్టాలని కోరారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది విద్యార్థులు ఉంటే అంత మందికి మెనూ ప్రకారం అన్ని అందించాలని సూచించారు. పేద విద్యార్థులు సక్రమంగా విద్య అందే విధంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. క్రమశిక్షణతో శ్రద్ధగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి రావాలని విద్యార్థినీలకు సూచించారు.



## త్రివేణిలో ఘనంగా హిందీ దినోత్సవం



**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్** జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా త్రివేణి పాఠశాలలో ఘనంగా వేడుకలు జరిగాయి. జాతీయ భాషగా హిందీ ప్రకటింపబడిన కారణంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదీని జాతీయ హిందీ భాషా దినోత్సవం గా జరుపుకుంటారు. ఉత్తర దక్షిణ భారతదేశాల మధ్య భాషా సాంస్కృతిక వారధిగా హిందీ భాషను మన ప్రభుత్వం గుర్తించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి భారత దేశ సాంస్కృతిక మరియు సామాజిక వారధిగా ఉత్తర దక్షిణ భారతదేశంలో ప్రజలు మేమంతా ఒకటే అనే భావనను పెంపొందించుకుంటూ త్రిభాషా సూత్రాన్ని అనుసరించి విద్యను అభ్యసిస్తూ ఉన్నారని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ హిందీ భాష నేర్చుకోవడం వల్ల భారతదేశంలో ఏ ప్రాంతంలోనైనా మనం మనగలమని అన్నారు హిందీ భాష భారతీయులందరి భాష అని తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీల్లోని విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కూసుమంచి మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**మండలంలోని పలు గ్రామాల్లో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదివారం పర్యటించారు. చౌటపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నూకల మల్లయ్య కుమారుడు సాయి ఇటీవలే మృతి చెందగా ఆయన ఇంటికి వెళ్ళి నూకల మల్లయ్యను పరామర్శించారు. అనంతరం పెరికసింగారం గ్రామంలో తిప్పని భుజంగారెడ్డి, ఆవుల మురళీలు, దేవునితండా గ్రామానికి చెందిన బానోతు రాందాస్ అనారోగ్యం బాధపడుతుండగా వారి ఇండ్లకు వెళ్ళిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసీఫ్ పాషా, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శతాధిక వృద్ధురాలు మృతి

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన కామేపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు గొట్టు పర్తి రంగమ్మ (101) శనివారం రాత్రి స్వర్గస్తులైనారు ఈమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్నారు ఈమెకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త అవధూతేంద్ర భక్తమండలి అధ్యక్షులైన గొట్టు పర్తి శివాజీ, నాగభూషణరావు కుమారులు ఉన్నారు నిత్యం ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా చురుగ్గా పాల్గొనే రంగమ్మ గారి మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు అధికారులు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి నివాళులర్పించారు

## వ్యభిచారం నిర్వహిస్తున్న గృహంపై టాస్క్‌ఫోర్స్ దాడులు ముగ్గురి అరెస్ట్

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** మండలంలోని చిరునోముల గ్రామంలో వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిపై ఆదివారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఒక విటుడు, మహిళ తోపాటు నిర్వాహకురాలుని దాడుల్లో పట్టుకున్నారు. పంచనామా నిర్వహించి ముగ్గురిని అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు. కొందరు టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు గ్రామానికి చేరుకుని దాడులు జరిపారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు.

## వాణి ఐ. టి. ఐ లో ప్రాంగణ నియామకాలు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఖమ్మం జిల్లా లో గత 40 సంవత్సరాల నుంచి నడపబడుచున్న లివాణి ఐటిఐ లి లో ప్రాంగణ నియామకాలు .ఎంతో మంది విద్యార్థులను ఉద్యోగులుగా తీర్చిదిద్ది ఇప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధి మొత్తం అందరూ పాల్గొనేలా ప్రాంగణ నియామకాలు 15/09/2025 న చేపడుతున్నామని తెలియజేస్తున్నాం ...ఈ నియామకాల్లో పాల్గొనే విద్యార్థుల యొక్క కనీస విద్యార్హతలు ఐటిఐ ఉత్తీర్ణులై ఉండవలెను. ఈ సంవత్సరం అనగా 2025 లో పాస్ అయిన విద్యార్థులు కూడా ఈ నియామకాల్లో పాల్గొనే అవకాశం కలదు. ఈ యొక్క ప్రాంగణ నియామకాలలో పాల్గొనే విద్యార్థులు తీసుకరవలిసిన సర్టిఫికెట్స్.లి ఐటిఐ, ఎస్ఎస్సి మెమో, క్యా సర్టిఫికెట్,ఆధార్ కార్డ్, పాన్ కార్డ్,బ్యాంక్ అకౌంట్, స్టడీ సర్టిఫికేట్, పాస్ ఫొటోస్ -4 తీసుకొని రాగలరు .మొదలగు వివరాలకు సంప్రదించాల్సిన చిరునామా ప్రిన్సిపాల్ వాని ఐటిఐ సారథి నగర్ ఖమ్మం , సెల్ నెంబర్ : 8886667691.

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా 4625 కేసులు పరిస్కారం: పోలీస్ కమిషనర్



**ఖమ్మం సూర్య సూర్య(మేజర్‌న్యూస్)–** జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 4625 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 52 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేశారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన 4625 కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -712, ఈ పెట్టి కేసులు -775, డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు - 2972, మైనర్ డ్రైవర్ కేసులు-8, సైబర్ కేసులు -158 పరిష్కరించడం ద్వారా 52,11,246 రూపాయలు బాధితులకు అందజేశారని తెలిపారు. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణి సొంత ఇంటి పథకాని కార్మికుల నుంచి భారీ స్పందన



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** సింగరేణి కార్మికులకు సొంతింటి కల పథకాని శ్రీకారం చుట్టినటువంటి అగ్ర నాయకత్వా%శీ% రాష్ట్ర కార్యదర్శిలు తుమ్మల రాజారెడ్డి, మందా నరసింహారావు ఆదేశాల మేరకు ఈరోజు మధ్యాహ్నం సిఐటియు కార్యాలయంలో నాయకులు ముత్యాల కార్తీక్, గాదే సంపత్ ఆధ్వర్యంలో ఆదివారం సిఐటియు కార్యాలయంలో మాట్లాడుతూ ప్రతి కార్మికుడికి సొంత ఇల్లు అనేది ఒక కల అని తన జీవితం మొత్తం కంపెనీకి దార పోసిన కార్మికుడు రిటైర్మెంట్ తర్వాత వచ్చే బెనిఫిట్స్ అమౌంట్ సరిపోక ఇబ్బంది పడుతూ విశ్రాంతి తీసుకునే వయసులో చిన్న చిన్నాచితక పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించే పరిస్థితి నెలకొందని ఉద్యోగం ఉన్నప్పుడు కార్మికుడు ఎంత గౌరవంగా ఉన్నాడో రిటైర్మెంట్ తర్వాత కూడా అంతే గౌరవంగా ఉండాలని అన్నారు సింగరేణి వ్యాప్తంగా 39800 మంది కార్మికుల పనిచేస్తుండగా అదే సింగరేణి వ్యాప్తంగా 50 వేల ఎనిమిది వందల పద్దెనిమిది కోటర్స్ ఉన్నవి చాలా క్వార్టర్స్ మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, క్వార్టర్స్ మొత్తం మట్టి గోడలతో 40 సంవత్సరాలు క్రితం నిర్మించినవి నివసించడానికి పనికి రాకుండా అధ్వానంగా ఉన్నాయని అని సొంత ఇంటి పథకం కింద ఎవరి ఇల్లు వాళ్ళకి ఇవ్వటం ద్వారా కార్మికుడితో పాటు కంపెనీకి కూడా లాభదాయకమని అన్నారు. కార్మికుడికి ఇస్తే తానే స్వయంగా ఇల్లు కట్టుకోవడం ద్వారా తన కల నెరవేరుతుందని అన్నారు వేజ్ బోర్డు ఒప్పందం ద్వారా కోటర్కు 70 యూనిట్స్ కరెంటు 50 గ్యాలన్స్ వాటర్ మాత్రమే ఉచితం మిగతా బిల్స్ ద్వారా కంపెనీకి లాభదాయకం అని మరియు సివిల్ మెయింటెనెన్స్ అనేది ఉండదని అన్నారు ఇవన్నీ గమనించినటువంటి అగ్ర నాయకులు యాజమాన్యంతో చర్చించి సెప్టెంబర్ 11 ,12 తేదీలలో సింగరేణి వ్యాప్తంగా సొంత ఇంటి కల కార్మికుల అభిప్రాయ సేకరణ బ్యాలెట్ బాక్స్ ఓటింగ్ కార్యక్రమం జరిపారని అన్నారు. ఈ బ్యాలెట్ ఓటింగ్ అయినటువంటి బాక్సును సత్తుపల్లి సిఐటియు ఆఫీస్ నందు కమిటీ సభ్యులు మరియు ఉద్యోగుల సమక్షంలో లెక్కించడం జరుగుతుందని అన్నారు మొత్తం కార్మికులు 745 మంది ఉండగా వారిలో 653 మంది సొంత ఇంటికి అనుకూలంగా 9 మంది క్వార్టర్ కి అనుకూలంగా పాల్గొన్నారు అని అన్నారు .ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నాయకులు ముత్యాల కార్తీక్ ,గాదే సంపత్, కందుల సుధాకర్ ,మాచర్ల స్ఫూర్తి, మానబోయిన నాగరాజు, కట్ట మంగరాజు, కే దుర్గా ప్రకాష్, శంకర్ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల పోరాటానికి...విజయం...!

- నూతనంగా మత్స్య సోసైటీ ఏర్పాటు
- 64 మంది కి సభ్యత్వం అందించిన ప్రభుత్వం
- అప్పలనరసింహాపురంలో మత్స్యకారుల జాతర





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని అప్పలనరసింహాపురం మత్స్యపారిశ్రామిక సంఘం నూతనంగా ఏర్పాటు చేశారు.గ్రామంలోని చెరువు కు సోసైటీ ఏర్పాటు చేసి మత్స్యకారుల అభివృద్ధికి సహకరించాలని గత ఐదేళ్లగా పోరాటం చేశారు. ఎట్టకేలకు ప్రభుత్వం మత్స్యశాఖ గుర్తించింది. గ్రామానికి చెందిన 64 మందికి సభ్యత్వం ను అందించారు.కొత్తగా సోసైటీ ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆదివారం మత్స్యకారులు చెరువు వద్ద సంబురాలు నిర్వహించారు.జాతర నిర్వహించారు.ఆటా, పాటలతో సందడి చేశారు. మహిళలు బోనాలు ఎత్తుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా సోసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ... మత్స్యకారులను ఆర్ధిక అభివృద్ధి సాధించేందుకు సొసైటీని ఏర్పాటు చేసి మాకు సహకరించిన మత్స్యశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు తోట వీరభద్రం,శీలం వెంకటేశ్వర్లు,శీలం వెంకట నరసయ్య,కోటేశ్వరరావు, బొమ్మకంటి చలమయ్య, చిన్న,శీలం శ్రీనివాస్ రావు, నాగర్జున తదితరులు పాల్గొన్నారు.

# విత్తనం నుండి మహా వృక్షం గా వనజీవి జీవితం' పుస్తకావిష్కరణ

**వనజీవి రామయ్య జీవితం ఆదర్శనీయం...**
**రచయిత నరేష్ జిల్లా అభినందనీయుడు**
**కాళోజీ అవార్డు గ్రహీత సీతారాం**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** వనజీవి రామయ్య జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని కాళోజీ అవార్డ్ గ్రహీత , ప్రముఖ కవి సీతారాం పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు పద్మశ్రీ అవార్డు తెచ్చిన రామయ్య చరిత్రను పుస్తకంగా మలచి మనకు అందించిన రచయిత నరేష్ జిల్లా అభినందనీయుడని పేర్కొన్నారు. అక్షరాల తోవ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో నరేష్ జిల్లా రచించిన 'విత్తనం నుండి మహా వృక్షం గా వన జీవి జీవితం' పుస్తకావిష్కరణ ఖమ్మం లోని ఆక్స్ ఫర్డ్ హైస్కూల్ లో ఆదివారం సాయంత్రం జరిగింది. అక్షరాల తోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్ అధ్యక్షత న జరిగిన సభలో సీతారాం మాట్లాడుతూ ఆరేళ్ళు గా రచయిత వన జీవి రామయ్య ను అనుసరించి అనేక విషయాలు తెలుసుకుని రాయడం అభినందనీయమన్నారు. ఇంకా ఈ సభలో సామాజిక సేవకులు కడవెండి వేణుగోపాల్, ప్రముఖ కవులు రచయిత లు అట్లూరి వెంకటరమణ, సైదులు ఐనాల, నయిమ్ పాషా, ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద ప్రసంగించారు. తొలుత రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రచయిత నరేష్ జిల్లాను అతిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామయ్య సతీమణి జానకమ్మ , అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, రాచమళ్ల ఉపేందర్, ప్రముఖ బాల సాహితీ వేత్త సయ్యద్ షఫీ , ప్రముఖ కవి వాగ్గేయకారుడు కన్నెగంటి వెంకటయ్య, కవులు ఎం వి రమణ, కోంద్రు బ్రహ్మం, నాగమోహన్, అమ్మఒడి బాబు, కళాకారులు మొగిలి, నాగ సాయి తదితరులు పాల్గొన్నారు. పమ్మి రవి, పాగి వెంకన్న, భద్ర, మోదుగు గోవింద్, నల్ల కృష్ణ పాడిన పాటలు సభికులను అలరించాయి

# మండలం లో కందాళ విస్తృత పర్యటన



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఆదివారం విస్తృతంగా పర్యటించారు. మండలం లోని పైనంపల్లి లో పలువురు కుటుంబాలను సందర్శించారు. చిన్నారులను ఆశ్వీరదించారు.అనంతరం స్థానిక రైతులతో మాట్లాడుతూ...యూరియా అందుతుందా లేదా పలు స్థానిక సమస్యల పై ఆరా తీశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోరకు నాయకులు,కార్యకర్తలు అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, పైనంపల్లి సోసైటీ చైర్మన్ నాగుబండి శ్రీనివాసరావు,నాయకులు కమదన ప్రవీణ్, శాఖమూరి సతీష్,మరికంటి రేణుబాబు,అనగాని నరసింహారావు, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి కుటుంబం తెలంగాణా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మంలో 'ఇన్నోవేట్ ది ఇన్నర్ సెల్ఫ్' ఆధ్యాత్మిక కార్యక్రమం



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** "మానవతా రక్షతి రక్షితా:" నినాదంతో, మానవతా సమాజ స్థాపనే లక్ష్యంగా ఆధ్యాత్మిక విశ్వ గురువు శ్రీ గురు విశ్వస్ఫూర్తి ఆశీస్సులతో, వారి భక్తులు "స్ఫూర్తి కుటుంబం – తెలంగాణ" ట్రస్ట్ ఏర్పాటు చేసి, పలు సామాజిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలోనే ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఖమ్మం పట్టణంలోని శ్రీ నగర్ కాలనీలోని ఎస్. ఆర్. కన్వెన్షన్ ఫంక్షన్ హాలులో, ' ఇన్నోవేట్ ది ఇన్నర్ సెల్ఫ్' పేరుతో సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా గవర్నమెంట్ ఐటిఐ కాలేజీ ప్రిన్సిపాల్ ఏ. శ్రీనివాస్ హాజరయ్యారు. సభనుద్దేశించి వారు మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులనీ, మానవతా విలువలు, మంచి అలవాట్లు బాల్యంలోనే చొప్పించాలని తెలియజేసారు. స్ఫూర్తి కుటుంబం-ట్రస్ట్ ద్వారా మానవత్వాన్ని ప్రచారించడం హర్షించదగ్గర విషయమని కొనియాడారు.
గురు విశ్వస్ఫూర్తి వారు సుమారు నాలుగు పదుల గ్రంథాలు రచించారు. మనిషి, మానవ సమాజానికి సంబంధించి అన్ని విషయాలు, అలాగే ఆధ్యాత్మిక సంబందిత విషయాలు, సాధన విధానాలు ఎన్నో పొందుపరచారు. వారందించిన ఆ జ్ఞానభండాగారాన్ని, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సభా కార్యక్రమాల ద్వారా మానవజాతికి అందిస్తున్నారని తంబూరి దయాకర్ రెడ్డి తెలియజేసారు.
మనిషి, మనసు, జీవితం, కుటుంబం, సమాజం, నేటి బాలల పట్ల కుటుంబ సమాజ బాధ్యత, ప్రాక్టికల్ ఫిలాసఫీ, రిలీజియస్ హ్యూమానిటీ అనే అంశాలపై సభికులు ఉపన్యసించారు. మానవత్వం ఆచరణలో తీసుకురావాలని, ప్రతి మనిషి సాటి మనిషిని, మనిషిగ గుర్తుంచి, గౌరవించడం మానవత్వం అని, దాన్ని ఆచరణలో నిరూపించు కోవాలని, మానవత్వ సమాజ స్థాపన అనే మహా యజ్ఞం కొరకు అందరూ భాగస్వామ్యం కావాలని ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ ఆళ్ళ రాజేష్ పిలుపునిచ్చారు. మనిషిలో పశుత్వం, క్రూరత్వంతో పెరిగి, మానవజాతి మనుగడకే ప్రమాదం పొంచి వున్న నేటి సమాజంలో, మనిషిలో మానవత్వం పెంపొందించాలనీ, సమాజంలో ఆత్మీయత స్థాపన జరగాలనేది శ్రీ గురు విశ్వస్ఫూర్తి ఆశయమని, డిప్యూటీ సివిల్ సర్జన్ డా. రామారావు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు కె. రాధాకృష్ణ, వి. విక్రమ్, ఎన్. సురేష్, జె. రవింద్రబాబు, రిటైర్డ్ స్కిన్ స్పెషలిస్ట్ డా. విమల, అసిస్టెంట్ ఇంజనీర్ గోపాల్, జె. వెంకటేశ్వరరావు, జోనల్ ఇంచార్జి శ్రీ ఎన్. రవికుమార్ తదితరులు విచ్చేసి సభలో పాల్గొన్నారు.



# యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**-జిల్లా కాంగ్రెస్ నాయకులు కొన్నేరు సత్యనారాయణ (చిన్ని)**



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** యువకులు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు కొన్నేరు సత్యనారాయణ(చిన్ని) అన్నారు. ఆదివారం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ నందు పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు షమీఉద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా బెంచ్ ప్రెస్ ఎంకరేజ్ మెంట్ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భాగం చిన్ని మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని,ప్రతీ రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా దృఢంగా, ఆరోగ్యంగా ఉంటారన్నారు. మనం ఏదైతే లక్ష్యం నిర్దేశించుకుంటామె దాని ఫలితం కోసం మనమే కష్టపడాలని ప్రతీ కష్టానికి పలితం తప్పకుండా ఉంటుందన్నారు.ప్రతీ ఒక్కరూ ఒక లక్ష్యం పెట్టుకొని ఆలక్ష్యం కోసం 365 రోజుకు నిరంతరం సాధన చేయాలని సాధన చేస్తే సాధ్యం కానిదంటూ ఏది ఉండదన్నారు.ఈ కార్యక్రమంలో జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు యుగెందర్ రెడ్డి, యామిని మల్టీస్పాలిటీ డాక్టర్లు యామిని కుమారి, నరసింహ సంజీవ్ కుమార్, ఉమ్మళ్ళ మల్లేష్ యాదవ్, కావేటి రమేష్, హైమదు, మలోత్ రాజా, వై.శివాసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను ఎప్పటికీ జరుపబోము

**- ప్రముఖ హిందూ ముస్లిం క్రైస్తవ మతాధికారుల పునరుద్ఘాటన**




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** పవిత్ర స్థలాలైన దేవాలయము మసీదు చర్చిలలో గాని మరే ఇతర పవిత్ర స్థలాలలో గాని బాల్యవివాహాలు చేయబోమని ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు పునరుద్ఘాటించారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యంలో వారాంతపు అవగాహన కార్యక్రమాలు ఖమ్మంలోని ప్రముఖ దేవాలయాలలో చర్చిలలో మసీదులలో ఆధ్యాత్మిక గురువుల ప్రతిజ్ఞ ,అవగాహన సందేశం కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది . అందులో భాగంగా ఆదివారం వైరా రోడ్ నందు గల ప్రముఖ చర్చి నందు ఫాదర్ సురేష్ సారథ్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది

ఈ సందర్భంగా ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ బాల్య వివాహం నేరమని ఇది పిల్లల ఆరోగ్యం విద్య మరియు రక్షణ లో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు 2024 లో అమలులోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత కూడా మైనర్ బాలికతో వివాహం లైంగిక అత్యాచారం కి ఎందుకు వస్తుంది అని నిర్దేశించిందని గుర్తు చేశారు భారతదేశంలో ప్రతి నిమిషానికి మూడు బాల్య వివాహాలు జరుగుతున్నాయని విచారం వ్యక్తం చేశారు తమ సంస్థ ద్వారా 75,500 ఒక బాల్య వివాహాలు నిలిపివేశామని నాలుగు కోట్ల 90 లక్షల మంది బాలివివాహాలు చేయబోమని ప్రతిజ్ఞ చేశారని తెలిపారు బాల్యవివాహముక్తుభారత్ ఉద్యమంలో భాగంగా ఈ వారాంతం అన్ని ప్రముఖ దేవాలయాలు చర్చిలు మరియు మసీదులలో మత గురువుల యొక్క సమక్షంలో అందరూ బాల్యవివాహాలు చేయబోమని ప్రతిజ్ఞ చేశారని తెలిపారు 2030 కల్లా బాల్య వివాహం లేని ఖమ్మం జిల్లాను భారతదేశాన్ని నిర్మిద్దామని విశ్వసించారు వివిధ మతాధికారులు మాట్లాడుతూ ఏ మతం కూడా బాలివివాహాన్ని ప్రోత్సహించదని పిల్లలను దైవ సమానులుగా చూడాలని బోధిస్తుందని ఉపదేశించారు పవిత్రమైన మతవిశ్వాసాన్ని ధర్మ సంరక్షకులుగా పిల్లలను రక్షించాల్సిన ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తురగాలని బోధించారు బాల్య వివాహాలను అంతం చేయడం అంటే బాలికలను రక్షించడమే కాదు భారతదేశ భవిష్యత్తును కూడా రక్షించడమని వారు నొక్కి వక్కాణించడం జరిగింది ఈ కార్యక్రమాలలో సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ సభ్యులు రాందాస్ భాస్కర్ రవీంద్ర రవిచంద్ర లు పాల్గొన్నారు

# సేవాపక్ష కార్యక్రమాలు విజయవంతం చేయండి

**-బిజెపి మండల అధ్యక్షుడు జూబ్బురు రమేష్..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ విమోచన దినం, భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 17 నుంచి ప్రారంభం అయ్యే సేవ పక్ష కార్యక్రమాలను విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు జూబ్బురు రమేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు యన్నం శ్రీను ఇంటి వద్ద మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం మండలంలో సేవాపక్ష కార్యక్రమాలు అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు నిర్వహించాలన్నారు. సేవాపక్ష కార్యక్రమాల్లో మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు- దేవాలయాలు- ముఖ్య ప్రదేశాల్లో స్వచ్ఛభారత్ నిర్వహించాలి, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలి, మొక్కలు నాటడం, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ తో పాటు సన్మాన కార్యక్రమాలు, ఆత్మ నిర్భర్, భారత్ విక్కసీద్భారత్ అంశాలపై మహిళ మోర్ఛ ఆధ్వర్యంలో అసెంబ్లీ స్థాయిలో చిత్రలేఖనం, పలు కార్యక్రమాలపై కార్యశాల చర్చించారు. బిజెపి పార్టీ గ్రామస్థాయిలో బలోపేతంతో పాటు ఆధ్యాత్మికత పెంపొందించడం, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భోగి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శులు నాగళ్ళ నరసింహారావు, రాచకొండ వెంకటేశ్వరరావు, కార్యదర్శులు మొగిలి రామకృష్ణ, బత్తుల వెంకట్రావు, బన్నె శ్రీనివాస్, పుల్లూరు వెంకటేశ్వరరావు, నాయకులు చిన్నం అప్పారావు ఇటుక సైదులు కంచు వెంకటేశ్వరరావు తాకటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ సభ్యుడు మృతి

**నివాళులర్పించిన పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్...**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....** మండలంలోని మునిగేపల్లి గ్రామంలో ఆదివారం సిపిఎం పార్టీ సీనియర్ సభ్యులు అయినాల వెంకటేశ్వర్లు (56) గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండు రమేష్ పార్టీ జెండా కప్పి నివాళు లర్పించారు. ముందుగా డాక్టర్ వెంకటేశ్వర్లు ఎర్రజెండా కప్పి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మాతరావు, షేక్ .బషీరుద్దీన్, మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి,బిక్కసాని గంగాధర్, సిపిఎం గ్రామ శాఖ సభ్యులు, సిపిఎం సానుభూతిపరులు పాల్గొని నివాళు లర్పించారు

## డ్రైనేజి వ్యవస్థను నెలకొల్పి... అక్రమ కట్టడాలను గుర్తించండి

**-జనసేన అధ్యక్షుడు షేక్ రహీం డిమాండ్..**



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -** పట్టణంలో చిన్నపాటి వర్షాలకు రోడ్లపైకి వర్షపు నీరు చేరి ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటుంటే సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించకుండా చోద్యం చూస్తున్నారని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు షేక్ రహీం ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇటీవల తుఫాను కారణంగా కురిసిన కొండపోత భారీ వర్షాల కారణంగా మండలంలోని పలు రహదారులు స్తంభించి నీట మునిగి ప్రజలు అసౌకర్యానికి గురికావడంతో ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. పట్టణంలో భారీ భవనాల కట్టడాలకు ముందు చూపు లేకుండా అనుమతులు ఇచ్చిన సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు నేడు వర్షపు నీరు రోడ్లపై నిలువ ఉండేలా చేసిందన్నారు. ఈ దిశలోనే మండలంలో అంతర్గత రోడ్లు కురుస్తున్న వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నాయని రోడ్లకు మరమ్మతులు చేపట్టాల్సిన అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో గాయత్రి నగర్ నీట మునగటానికి అక్రమ కట్టడాలు కారణమని అధికారులు పంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులను ఇచ్చి ప్రజల సౌకర్యానికి తూట్లు పొడిచారని ధ్వజమెత్తారు. భారీ వర్షాలు కురిసినప్పుడు అప్పకుంట చెరువు నిండిన తర్వాత చెరువు నుండి దిగు ప్రాంతానికి ప్రవహించే వర్షపు నీరు గతంలో నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా ఉండటంతో సరాసరిగా దిగువ ప్రాంతంలో ఉన్న కోమాళ్ళ చెరువులోకి నీరు చేరేదని, ఇప్పుడు అక్రమ కట్టడాల వలన డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వలన కొద్దిపాటి వర్షానికె రోడ్లపైకి నీరు ప్రవహించి చెరువులను తలపిస్తుందని అన్నారు. గాయత్రీ నగర్ కు ఆనుకొని ఆయకట్ట ఏర్పాటు చేసి నూతన డ్రైనేజీల నిర్మాణాలను చేపట్టాలని ఆయన అన్నారు. మండలంలో ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు ఏర్పాటు చేశారు కానీ డ్రైనేజీలు నిర్మాణం చేయడం మరిచారన్నారు. ఈ దిశలోనే పట్టణంలో ఉన్న రాంజికుంటను సర్వే నిర్వహించి చుట్టుపక్కల ఉన్న అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్న కాలువలను పూడికతీసి వర్షపునీరు రోడ్లపై ప్రవహించకుండా పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాక్షేత్రంతోనే సమస్యలు పరిష్కరించుకుంటామంటూ ఆయన ఘాటుగా స్పందించారు.

## లంబాడి జాతిపై జరుగుతున్న కుట్రను తిప్పికోడతాం

**-ఆత్మగౌరవ సభకు వెళ్లిన మండల లంబాడి నాయకులు**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన లంబాడి ఆత్మగౌరవ సభకు మండల వివిధ లంబాడి సంఘాల నాయకులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. లంబాడి జాతి పై జరుగుతున్న కుట్రను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. లంబాడి ఆత్మగౌరవ సభ ద్వారా కుట్రలను తిప్పికొడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు హలావత్ రఘు, నరసింహారావు, బానోత్ రాంజీ, కిషన్, దుర్గాప్రసాద్, భూక్యా రమేష్, హరీష్ పాల్గొన్నారు.